
జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

## మురిసిన మువ్వన్నెల జెండా..

జగిత్యాలరూరల్/జగిత్యాలజోన్/కోరుట్ల/కోరుట్ల రూరల్/మెట్‌పల్లి/మేడిపల్లి/ధర్మపురి/రాయికల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/పెగడపల్లి/సారంగాపూర్/బుగ్గారం/మల్యాల: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం, మండల కేంద్రాలు, పట్టణ కేంద్రాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, వివిధ పార్టీల కార్యాలయాలు, యువజన సంఘాలు, ఇతర సంఘాల కార్యాలయాలు అన్నింటిలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. జాతీయ ఉద్యమ తీరును వక్తలు కొనియాడారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కొండ గట్టు ఆలయంలో జెండావిష్కరిస్తున్న ఏవో


ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ


దుబ్బరాజన్న ఆలయంలో జెండావిష్కరిస్తున్న ఈవో


మెట్‌పల్లి బల్దియా కార్యాలయంలో కమిషనర్, సిబ్బంది


భీమారంలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్


కోరుట్ల తహసీల్దార్ కార్యాలయంలో..


ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణ


రాయికల్‌లో జెండావిష్కరిస్తున్న అధికారులు


బుగ్గారం తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న తహసీల్దార్


పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..


జిల్లా కోర్టులో జెండా ఎగురవేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి


ఇందిరాభవన్‌లో జెండావిష్కరిస్తున్న మంత్రి అడ్లూరి


మెట్‌పల్లిలో సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు


మంత్రి అడ్లూరి చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌గౌడ్

## ఉత్తమ సేవలకు పురస్కారం

జగిత్యాలటౌన్: జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులకు పురస్కారాలు వరించాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతులమీదుగా అవార్డులు స్వీకరించారు. కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఎస్పీ అశోక్‌కుమార్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.


రఘుచందర్, డీఎస్పీ జగిత్యాల


చిరంజీవి, ఎంపీడీవో, రాయికల్


చైతన్యసుధ, మెడికల్ ఆఫీసర్, కోరుట్ల


వెంకటరాజశేఖర్, ఎంపీడీవో, కథలాపూర్


టి.శ్రీలత, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, మెట్‌పల్లి


రాము, జిల్లా విద్యాధికారి


రాజ్‌కుమార్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్


అశోక్, ప్రిన్సిపాల్ ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల

## కాంగ్రెస్ నాయకుడికి మంత్రి పరామర్శ


సంతాపం తెలుపుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

కొడిమ్యాల: కాంగ్రెస్ నాయకుడు, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావును మండలంలోని నాచుపల్లిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,చొప్పదండి ఎమ్మెల్యేతో కలిసి శుక్రవారం పరామర్శించారు. రాజనర్సింగారావు తల్లి ప్రేమలత(68) ఇటీవల చనిపోగా, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ప్రేమలత చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

## పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ కోసం రూ లక్ష విరాళం

కథలాపూర్: మండలంలోని సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు కోసం స్థానికుడైన అమెరికాలో ఉంటున్న గట్ల నర్సింగం రూ. 1 లక్ష విరాళం శుక్రవారం హెచ్‌ఎంకు పంపించారు. పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని, అందుకోసం తనవంతుగా రూ.1 లక్ష అందించినట్లు దాత గట్ల నర్సింగం తెలిపారు. దాత సేవలు మరవలేనివని హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

**బెదిరించిన సంఘం నాయకులపై కేసు**

మెట్‌పల్లి: పట్టణంలోని గాజులపేటకు చెందిన దుగ్గి బుచ్చయ్య(60) అనే వ్యక్తిని బెదిరింపులకు గురిచేస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. బుచ్చయ్య స్థానిక కాపు సంఘంలో సభ్యుడిగా కొనసాగుతున్నాడు. అదే సంఘంలో సభ్యులైన గోనెల శేఖర్, గోనెల రాజారెడ్డి, రమేశ్, లక్ష్మణ్, చిన్న లింగంలు బుచ్చయ్యను కులబహిష్కరణ చేశామని, అతని కుటుంబంతో మాట్లాడితే రూ.2లక్షల జరిమానా విధిస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ మేరకు అతను ఫిర్యాదు చేయడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఉషోదయ హ్యాండ్లూమ్స్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సంస్కృతి, సాంప్రదాయాలను పాటించాలని, కళాకారులు తయారుచేసిన చేనేత వస్త్రాలు, హస్తకళ రూపాలు ప్రతీ ఒక్కరు వాడాలన్నారు. కార్యక్రమంలో ఉషోదయ అధ్యక్షుడు శనిగరం కిశోర్ పాల్గొన్నారు.


చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఘనంగా దుర్గామాత విగ్రహ పునఃప్రతిష్ఠాపన


దుర్గామాత విగ్రహం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో భక్తులు

కథలాపూర్: మండలకేంద్రంలోని దుర్గామాత దేవాలయంలో దుర్గామాత విగ్రహం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయగా... భక్తులు టెంకాయలు కొట్టి ప్రతిష్ఠించారు. అనంతరం ఆలయంపై శిఖరాన్ని ప్రతిష్ఠించారు. ఉత్సవాల్లో నాయకులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ధర్మారంలో ఘనంగా అష్టలక్ష్మి కలశపూజ**

ధర్మారం: మండల కేంద్రంలోని శ్రీ కల్కి ఆలయంలో ధర్మకర్త పుస్కూరి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం అష్టలక్ష్మి కలశపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరైనారు.

**నృత్యకళాకారిణి అంజనశ్రీని సన్మానం**

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన బొమ్మకంటి అంజనశ్రీ అనే దివ్యాంగురాలు నృత్యంలో రాణించడంతో శుక్రవారం గ్రామంలోని యూఏఈ దుబాయ్ వారధి సంఘం సభ్యులు అంజనశ్రీని ఘనంగా సన్మానించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాసరి రవి, వెంకటేశ్వర్లు, బెజ్జంకి మోహన్, మాజీ ఉపసర్పంచ్ ఆర్మూర్ నరేందర్, దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం, మై విలేజ్‌షో ఫేమ్ యూట్యూబర్ అంజిమామ, రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ


వాటర్‌ప్యూరిఫైర్ అందిస్తున్న దాతలు

రాయికల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జోగోని రాజేశం శుక్రవారం తన తల్లిదండ్రులు లస్మక్క, గంగరాజంల జ్ఞాపకార్థం రూ.20 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైర్‌ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కాపు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాఠశాలకు ప్రింటర్ బహూకరణ**

పెగడపల్లి: మండలంలోని మద్దులపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన ముస్కు భూంరెడ్డి అనే విశ్రాంత ఉపాధ్యాయుడు శుక్రవారం ప్రింటర్‌ను బహూకరించారు. రూ. 15 వేల విలువ గల ప్రింటర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్థుల సమక్షంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా భూంరెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

**విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత**

పెగడపల్లి: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో గతేడాది పదిలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల పూర్వ ఉపాధ్యాయుడు ఎస్‌కె ఆసిఫ్ అలీ శుక్రవారం నగదు ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన ఏడుగురు విద్యార్థులకు రూ. 1116 చొప్పున, రెండో టాపర్‌గా నిలిచిన ఏడుగురు విద్యార్థులకు రూ. 516 చొప్పున అందజేశారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎర్ర లక్ష్మి


లక్ష్మిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మల్లాపూర్: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఎర్ర లక్ష్మి నియామకయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు ఉత్తర్వులు విడుదల చేశారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మిని మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడాల గంగాధర్, బీజేపీ నాయకులు ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి కోసమే ఉచితంగా కుట్టు శిక్షణ



మహిళలకు సర్టిఫికెట్లు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులు

మెట్‌పల్లి: మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం కోసమే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు శిక్షణను ఇస్తున్నామని అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాస్‌రావు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ పూరి పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ తరపున ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో ఇప్పటి వరకు వందలాది మంది శిక్షణను తీసుకున్నారన్నారు. కార్యక్రమాల్లో వేములవాడ చంద్రశేఖర్, ఇల్లెందుల శ్రీనివాస్, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్సైకి సన్మానం


ఏఎస్సైని సన్మానిస్తున్న సీఐ రవి, ఎస్సై నరేశ్‌కుమార్

మల్యాల: ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన మల్యాల మండల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రుద్ర కృష్ణను శుక్రవారం సీఐ నీలం రవి, ఎస్సై నరేశ్‌కుమార్ సన్మానించారు. విధి నిర్వహణలో నిబద్ధత, నిజాయితీకి గుర్తింపు లభించిందని, రాష్ట్రపతి మెడల్ సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్సై నరేశ్‌కుమార్ తోపాటు, హెడ్‌కానిస్టేబుల్ మల్లారెడ్డి, కానిస్టేబుళ్లు రాజేందర్, నరేశ్, మహేశ్, సంతోష్, హెజీ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట గ్రామశివారులో వైకుంఠధామం(శ్మశానవాటిక)లో దహనవాటిక పైకప్పు ఒక భాగం కూలింది. మిగతా పైకప్పు కూలిపోయేలా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు. పైకప్పు కూలిపోయి ప్రమాదం పొంచి ఉందని అటువైపు ప్రజలు వెళ్లడానికి భయపడుతున్నారు. అధికారులు చొరవ చూపి దహనవాటిక పైకప్పును త్వరగా మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

**సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి**
**రాజేందర్, ఏపీవో కథలాపూర్, సెల్ నంబర్: 9959225927**

### వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

## ఆటో డ్రైవర్ శ్రమదానం


శ్రమదానం చేస్తున్న ఆటోడ్రైవర్ గంగధరి అంజన్న

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తుంగూర్-కండ్లపల్లి గ్రామాల మధ్య పెద్దవాగుపై వంతెనను అనుకుని ఉన్న అప్రోచ్ రోడ్డు వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారాయి. వంతెన మీదుగా ఆటోలు, ద్విచక్రవాహనాలు, స్కూల్‌వ్యాన్‌లు నడుస్తుంటాయి. కోతకు గురైన చోట తాత్కాలికంగా మట్టిపోయడంతో కొద్దిరోజులకే మళ్లీ యథాస్థితికి చేరుతుందని ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. ఈనేపథ్యంలో కండ్లపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గంగధరి అంజన్న కోతకు గురైన అప్రోచ్‌రోడ్డుపై శుక్రవారం బండలు, చిన్న చిన్న రాళ్లు వేసి మట్టితో తాత్కాలిక మరమ్మతు చేశాడు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి అప్రోచ్ రోడ్డుకు పూర్తిస్థాయి మరమ్మతు చేయాలని కోరారు.